RNI NO : TELTEL/2023/88524

మెదక్ టైమ్స్ దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 314
శనివారం, అక్టోబర్ 31, 2026 , పేజీలు - 4 వెల : 2/-


మంచిమాట

మంచిమాట దానం లాంటిది,
ప్రతిఫలంగా పుణ్యాన్ని అందిస్తుంది.
చెడ్డమాట అప్పులాంటిది, ప్రతిగా
వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.

ఆఖరి శ్వాస వరకు

ప్రజా సేవ చేస్తూనే ఉంటా

- ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా
- దేశం కష్టాల్లో ఉంటే కొందరు సంతోషిస్తున్నారు
- దేశానికి అత్యంత బలమైన స్తంభాల్లో అన్నదాతలు ఒకరని ప్రధాని మోదీ అన్నారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.



న్యూ ఢిల్లీ :దేశం కష్టాల్లో ఉంటే సంతోషించే వ్యక్తులు కొందరు ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. తనను అప్రతిష్టపాలు చేసేందుకు ఇరాన్ యుద్ధం తర్వాత రైతులకు ఎరువులు, ప్రజలకు ఎల్పీజీ గ్యాస్ అందవని కొందరు పనిగట్టుకుని వదంతులు సృష్టించారని మండిపడ్డారు. తన ఆఖరి శ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని ప్రధాని తెలిపారు. గుజరాత్‌లోని బనస్కాంతలో 14వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అలాగే భిల్డీలో ఏర్పాటు చేసిన 'భారత్ బోవిన్ బ్రీడింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్'ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల మధ్య ఎరువుల ధరలు భారీగా పెరిగినా ఆ భారాన్ని రైతులపై పడకుండా తమ ప్రభుత్వం అడ్డుకుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి, వారిని సాధికారులను చేసిందని తెలిపారు.

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ

భూములను కాపాడాం

- మియాపూర్‌లో 550 ఎకరాలపై సుప్రీంకోర్టు తీర్పు
- భూముల విలువ రూ.50 వేల కోట్లు అని సీఎం వెల్లడి
- రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడినట్లు ప్రకటన
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై భూ ఆక్రమణ ఆరోపణలు



హైదరాబాద్ :మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను కొల్లగొట్టేందుకు కేసీఆర్, ఆయన బంధువులు అనేక రకాలుగా ప్రయత్నించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూములను కొట్టేసేందుకు గోల్డ్‌స్టోన్ ప్రసాదరావు ప్రయత్నించారన్న ఆయన ఈ భూముల విషయంలోనే బీఆర్?ఎన్ రాజ్యసభ ఎంపీ దామోదరరావుకు ప్రసాదరావు ఖరీదైన కారు బహుమతిగా ఇచ్చారని అన్నారు.కేసీఆర్ సర్కారు ఏ ప్రయత్నం చేయలేదుకొందరు అధికారులను అడ్డంపెట్టుకుని భూములు కొట్టేయాలని బీఆర్?ఎస్? నేతలు చూశారన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ వివాదంలో ఆ అధికారులు కూడా అరెస్టయ్యారని తెలిపారు. మియాపూర్‌లోని 550 ఎకరాలను కాపాడేందుకు కేసీఆర్ సర్కారు ఏ ప్రయత్నం చేయలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించి రూ.50 వేల కోట్ల ఆస్తిని కాపాడుకోగలిగామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఈ భూములు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఈ భూములను వేలం వేసి దళిత, బహుజనుల కోసం ఖర్చు చేస్తామని ప్రకటించారు.

యూపీలో మరోసారి అధికారంలోకి వస్తాం



న్యూ ఢిల్లీ :ఉత్తర(ప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర హోంమంత్రి అమిత్? షా శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే దీనిని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని వెల్లడించారు.మమ్మల్ని ఎవరూ కదిలించలేరు!ప్రస్తుతం యూపీలో బీజేపీ ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, దానిని ఎవరూ కదిలించలేరని అమిత్ షా అన్నారు. "యూపీలో బీజేపీ ప్రభుత్వం అంగదుడి పాదం (కదిలించలేనిది) లాంటిది. దీనిని ఎవరూ

మూసీ ప్రక్షాళనకు మేము

వ్యతిరేకం కాదు

- గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్ రావు
- కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ



హైదరాబాద్ :మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరు తో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయనంచారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే

ఉపేక్షించం



హైదరాబాద్, అక్టోబరు 30 :

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (స్పష్టం చేశారు. కంచె గచ్చిబౌలి నుంచి మియాపూర్ వరకు ప్రభుత్వానికి దక్కిన వరుస న్యాయ విజయాలని పేర్కొన్నారు. కంచె గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి అనుకూల తీర్పు వచ్చిందని వెల్లడించారు.హైదరాబాద్‌లో ఈరోజు (శుక్రవారం) మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు.తాజాగా మియాపూర్ భూముల విషయంలోనూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం వరించిందని తెలిపారు.దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని పేర్కొన్నారు. రెవెన్యూ, న్యాయశాఖ, ప్రభుత్వ న్యాయవాదుల మధ్య సమన్వయంతో న్యాయపోరాటం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పాత భూ రికార్డులు, రెవెన్యూ ఆధారాల పరిశీలనతో ప్రభుత్వ హక్కుల పరిరక్షిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు రాష్ట్ర ప్రజల ఉమ్మడి ఆస్తి అని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పనిలేక తిరుగుతున్నానా?

రేవంత్ సర్కార్‌ను కూల్చేదాకా ఆగను

- జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఈటల పాదయాత్ర
- ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని హెచ్చరిక
- నిధులు తేలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్



జవహర్‌నగర్: జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్తంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేంత వరకే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని ఆయన హెచ్చరించారు.పనిలేక తిరుగుతున్నానంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై ఈటల ఘాటుగా స్పందించారు. "డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం నేను పాదయాత్ర చేస్తుంటే, ఈటల రాజేందర్‌కు పనిలేక తిరుగుతున్నాడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేదాకా మాత్రమే కాదు.. మీ ప్రభుత్వం కూలిపోయే వరకు నేను తిరుగుతూనే ఉంటా" అని ఆయన స్పష్టం చేశారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ కోసం అయ్యే ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని ఈటల డిమాండ్ చేశారు. నివేదిక ఇస్తే, ప్రధానమంత్రి మోదీని ఒప్పించి అవసరమైన నిధులను తానే తీసుకొస్తానని ప్రకటించారు.

ఫార్ములా ఈ రేసు కేసు.. విచారణకు

హాజరు కాని కేటీఆర్

- డిసెంబర్ 4కు వాయిదా



హైదరాబాద్: సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసు విచారణ వాయిదా పడింది. నాంపల్లి ఏసీబీ (ఖాజీదీ) ప్రత్యేక కోర్టులో విచారణకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ (ఎవీణూ) మాజీ చీఫ్ ఇంజినీర్ బి.ఎల్.ఎన్. రెడ్డి కోర్టుకు హాజరయ్యారు. అయితే కేసులో మరో నిందితుడైన స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర రావు విచారణ ప్రారంభ సమయానికి హాజరుకాకపోవడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. సమయానికి విచారణకు హాజరుకాని కారణంగా కిరణ్ మల్లేశ్వరరావుపై ఏసీబీ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ (చీదీజి) జారీ చేసింది. ఆ తర్వాత ఆయన కొంత ఆలస్యంగా కోర్టుకు చేరుకోవడంతో, జారీ అయిన వారెంట్‌ను రీకాల్ చేయాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాది పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు, ఈ కేసులో నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) వ్యక్తిగత ఇతర కారణాల వల్ల కోర్టుకు హాజరుకాకపోవడంతో ఆయన న్యాయవాది ఆబ్సెంట్ (హాజరు మినహాయింపు) పిటిషన్ దాఖలు చేశారు. ఫార్ములా ఈ రేసు కేసు విచారణలో భాగంగా దాఖలైన డిశ్చార్జ్ పిటిషన్‌పై కూడా కోర్టులో వాదనలు జరిగాయి. ఈ డిశ్చార్జ్ పిటిషన్‌పై తమ కౌంటర్ దాఖలు చేయడానికి ఏసీబీ తరఫు న్యాయవాదులు మరికొంత సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. శుక్రవారం నాడు ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఏసీబీ న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.

హైదరాబాద్‌కు జనవరి నుంచి 8 నెలల పాటు

భారీ నీటి కష్టాలు



హైదరాబాద్ :హైదరాబాద్ నగరానికి 8 నెలల పాటు తీవ్ర నీటి కష్టాలు తప్పవని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. మంజీరా, సింగూరు జలాశయాలు అడుగంటిపోవడంతో సుమారు రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటి కొరత ఏర్పడనుందని ఆయన తెలిపారు. ఈ ప్రభావం వచ్చే ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుందని హెచ్చరించారు.ప్రాజెక్టులలో నీటి మట్టాలు పడిపోవడం, భూగర్భ జలాలు తగ్గడంతో సమస్య తీవ్రంగా మారిందని అశోక్ రెడ్డి వివరించారు. ఈ కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

అర్నబ్ తుపాన్ బీభత్సం

- రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు సీఎం చర్యలు



అమరావతి: అర్నబ్ తుపాన్ బీభత్సం నుంచి రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రభు త్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ంది. తుపాన్ ప్రభావం మొదలైనప్పటి నుంచి నాలుగు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర పర్యవేక్షణ, క్షేత్ర స్థాయి పర్యటనలతో సహాయక చర్యలను వేగవంతం చేసున్నారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు పర్యటనకు బయలుదేరే ముందు కూడా అధికారులతో మరోసారి సమీక్ష నిర్వహించి విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణలో పురోగతిని తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ సిబ్బందిని రప్పించి సరఫరా పునరుద్ధరణను వేగవంతం చేశారు.

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా..

మళ్లీ మారిన షెడ్యూల్

- ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి
- సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం



న్యూ ఢిల్లీ :తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువుతెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటురెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది.

అమీన్‌పూర్‌లో అక్రమ షెడ్ల కూల్చివేత

- బీరంగూడ -- కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారిపై కొరడా
- సర్వే నంబర్ 208లోని 50 తాత్కాలిక షెడ్లు నేలమట్టం
- ఎవరైనా మళ్లీ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు తప్పవు: తహసీల్దార్ వెంకటేశం హెచ్చరిక





అమీన్‌పూర్, అక్టోబర్ 30:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ మండల్ పరిధిలోని ప్రభుత్వ, వివాదాస్పద స్థలాలను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలపై అధికారులు కొరడా ఝుళిపించారు. బీరంగూడ నుంచి కిష్టారెడ్డిపేట వెళ్లే ప్రధాన రహదారి పక్కన వెలిసిన దాదాపు 50 అక్రమ తాత్కాలిక షెడ్లను శుక్రవారం రెవెన్యూ, జిహెచ్‌ఎంసి అధికారులు పూర్తిగా తొలగించారు. తహసీల్దార్ వెంకటేశం పర్యవేక్షణలో ఈ కూల్చివేతలు జరిగాయి.కోర్టు వివాదంలో ఉన్నా తగ్గని ఆక్రమణలుఅమీన్‌పూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 208 స్థలానికి సంబంధించి గత కొంతకాలంగా న్యాయస్థానంలో వివాదం కొనసాగుతోంది. గతంలో కూడా ఇదే సర్వే నంబర్లలో అక్రమ నిర్మాణాలను గుర్తించి అధికారులు పలుమార్లు తొలగించారు. అయినప్పటికీ కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా రేకుల షెడ్లు వేసి, దుకాణాలు ఏర్పాటు చేస్తూ అద్దెలకు ఇస్తూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, విచారణ అనంతరం రోడ్డుకు ఇరువైపులా ఉన్న సుమారు 50 అక్రమ నిర్మాణాలను అధికారులు నేలమట్టం చేశారు. చట్టపరమైన చర్యలు తప్పవు: తహసీల్దార్ కోర్టు పరిధిలో ఉన్న స్థలాలను, ప్రభుత్వ భూములను ఆక్రమించి షెడ్లు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వెంకటేశం హెచ్చరించారు. ఈ భూములను ఆక్రమించి విక్రయాలు, వ్యాపారాలు చేస్తున్న వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అధికారులు, రెవెన్యూ సిబ్బందితో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి...



పాపన్నపేట,అక్టోబర్,30, మెదక్ టుడే న్యూస్:
ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతిచెందిన చెందిన సంఘటన ఏడుపాయల చెక్ డ్యాంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు.పాపన్నపేట గ్రామానికి చెందిన ఆకుల క్రిష్ణ(30) కూలీ పనులు చేస్తూ జీవితం గడుపుతున్నాడు.గురువారం రాత్రి సమయంలో ఏడుపాయల వద్ద ఉన్న తన తల్లి అంజమ్మ వద్దకు వెళ్లాడు.శుక్రవారం ఉదయం స్నానం చేసేందుకు ఏడుపాయల చెక్ డ్యాం వద్దకు వెళ్లి చెక్ డ్యాంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యాడు.అక్కడే ఉన్న స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో గాలించగా క్రిష్ణ మృతదేహం లభ్యమైంది.మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఉల్లి తిమ్మాయిపల్లిలో భూభారతి
భూముల రీ సర్వేపై గ్రామసభ



- తూప్రాన్ ఆర్డీవో రైతుల సందేహాలకు ఓపికగా సమాధానం

చేగుంట అక్టోబర్ 30 మెదక్ టుడే న్యూస్
చేగుంట మండలం ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామంలో భూభారతి భూముల రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూప్రాన్ ఆర్డీవో ముఖ్య హాజరై రైతులకు భూభారతి పథకం ఉద్దేశాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ రీ సర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు, గ్రామ ప్రజలు తమ భూములకు సంబంధించి ఎదుర్కొంటున్న సరిహద్దు వివాదాలు, పట్టాల్లో తప్పులు, ఇతర సమస్యలపై అడిగిన ప్రశ్నలకు ఆర్డీవో ఓపికగా సమాధానం చెప్పారు. ప్రతి రైతు సందేహాన్ని నివృత్తి చేశారు.భవిష్యత్తులో రైతు లకు సరిహద్దుల విషయంలో ఎలాంటి గొడవలు, వివాదాలు జరగకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ రీ సర్వేను చేపడుతోందని ఆర్డీవో తెలిపారు. అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ ద్వారా ప్రతి ఎకరాను, ప్రతి గుంటను అత్యంత పక్కాగా, కచ్చితంగా కొలిచి హద్దులు నిర్ణయిస్తామని స్పష్టం చేశారు.అందువల్ల రైతులందరూ ఈ సర్వేకు పూర్తిగా సహకరించాలని కోరారు.ప్రతి రైతు తమ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులను అందుబాటులో ఉంచుకో వాలని, సర్వే బృందం వచ్చినప్పుడు పొలం వద్ద ఉండి తమ హద్దులను చూపించాలని సూచించారు.
ఈ గ్రామసభలో ఆర్డీవో బావయ్య, సర్వేయర్ ఏడీ కిషన్, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, డీటీ ఎమ్మార్వో రమేష్, ఆర్ఐ జై భారత్ రెడ్డి, జీపీవో భాస్కర్, రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మెదక్ ఆర్‌డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల
ప్రతినిధులతో సమావేశం



మెదక్,అక్టోబర్,30,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
శుక్రవారం మెదక్ ఆర్‌డీఓ కార్యాలయంలో 34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఆర్‌డీఓ మరియు ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) డాక్టర్ కె. రామాదేవి ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం పొడిగింపు మరియు సవరించిన షెడ్యూల్ గురించి వివరించారు.నోటీసుల జారీ, విచారణ మరియు పరిష్కార ప్రక్రియ గడువును నవంబర్ 26వ తేదీ వరకు పొడిగించినట్లు, తుది ఓటర్ల జాబితాను నవంబర్ 30వ తేదీన ప్రచురించనున్నట్లు తెలియజేశారు.అదేవిధంగా నోటీసుల పరిష్కారానికి సంబంధించిన పెండింగ్ నివేదికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ప్రస్తుతం కేవలం387 నోటీసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయనివాటిని కూడా త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు.అలాగే ఫారం-6, ఫారం-8ఏ, ఫారం-7 మరియు ఫారం-8 దరఖాస్తుల పరిష్కార పురోగతి, వాటి ప్రస్తుత స్థితి గురించి వివరించారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్‌డీఓ డాక్టర్ కె.రమాదేవి కోరారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాలపై అవగాహనకు
మెదక్‌లో ఫ్లాష్ వాక్



- సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి
- జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



మెదక్,అక్టోబర్,30,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, వాటి బారిన పడకుండా అప్రమత్తం చేయడమే లక్ష్యంగా మెదక్ పట్టణంలో శుక్రవారం ఫ్లాష్ వాక్ నిర్వహించారు.అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ జెండా ఊపి ఫ్లాష్ వాక్‌ను ప్రారంభించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి రామాలయం మీదుగా రాందాస్ చౌరస్తా వరకు ఈ ఫ్లాష్ వాక్ కొనసాగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, పెట్టుబడుల పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్టుల పేరుతో బెదిరింపుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, డీఎస్పీలు సుభాష్ చంద్రబోస్, రంగనాథ్, సీఐలు మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ జోనల్ టీ20లో
మెదక్ పోలీసుల సత్తా





- ఫైనల్లో సిరిసిల్లపై 56 పరుగుల తేడాతో ఘన విజయం
- విజేత జట్టును ఘనంగా సన్మానించిన ఎస్పీ, డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్,అక్టోబర్,30,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
కరీంనగర్‌లో జరిగిన ఇంటర్ జోనల్ టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో మెదక్ జిల్లా పోలీస్ జట్టు సత్తా చాటింది. ఫైనల్‌లో సిరిసిల్ల పోలీస్ జట్టుపై 56 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. విజేత జట్టును శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ టోర్నమెంట్‌లో మెదక్, సిద్దిపేట, కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల పోలీస్ జట్లు పాల్గొన్నాయి. తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్ కెప్టెన్సీలో బరిలోకి దిగిన మెదక్ జట్టు సమిష్టి కృషి, అద్భుత ఆటతీరుతో ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం ప్రదర్శించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో సిరిసిల్ల జట్టును ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది.టోర్నమెంట్‌లో మూడు మ్యాచ్‌లలో కలిపి 295 పరుగులు సాధించిన సాయి లాటి 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' అవార్డును దక్కించుకున్నారు.జట్టును సమర్థవంతంగా నడిపించి విజయానికి కీలక పాత్ర పోషించిన కెప్టెన్ తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్‌ను, అద్భుత బ్యాటింగ్‌తో రాణించిన సాయి లాటిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జట్టు సభ్యులందరినీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.క్రీడలు పోలీసుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, సమష్టి కృషి స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు.భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో మరిన్ని విజయాలు సాధించి మెదక్ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, సీఐలు మహేష్, వేంకట రాజా గౌడ్, సిబ్బంది, పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి



- సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతుల ప్రదానం.. పోలీసు కానిస్టేబుల్ ప్రసాద్ పాటల ఆవిష్కరణ
- రామాయంపేటలో రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభించిన మెదక్ ఎస్పీ,డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



మెదక్,అక్టోబర్,30,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటం గొప్ప సేవ అని, రక్తదాతలు దేవుడి రూపంలో వచ్చి ప్రాణదానం చేసిన వారితో సమానమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రామాయంపేటలో లయన్స్ క్లబ్, తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో, రామాయంపేట సర్కిల్ పోలీసుల సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు.అనంతరం రామాయంపేట పోలీసులు నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు.షీ టీమ్స్ అవగాహన, సైబర్ భద్రతపై కానిస్టేబుల్ ప్రసాద్ రచించిన పాటలను ఆవిష్కరించి ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో సంఘ విద్రోహ శక్తుల చేతిలో 14 మంది పోలీసులు అమరులయ్యారని తెలిపారు.వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించి ప్రాణాలు కాపాడాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం సమాజాన్ని డ్రగ్స్, సైబర్ నేరాలు తీవ్రంగా పట్టిపీడిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ సైదా, ఎస్సైలు బాలం రాజు, రాజేష్, శివానందం, చైతన్య కుమార్ రెడ్డి, సృజన
పోలీసు సిబ్బంది, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ సభ్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు మత్తు పదార్థాల

నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



● అదనపు కలెక్టర్ నగేష్

మెదక్,అక్టోబర్,30,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు , మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించి ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టోరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ, మత్తు పదార్థాల నియంత్రణ సమావేశంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై, మత్తు పదార్థాలు నియంత్రణపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో మత్తు పదార్థాలు నియంత్రించి, యువత మత్తుకు బానిస కాకుండా చూడాలని, బ్లాక్ స్పాట్లను గుర్తించాలని ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలతో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రహదారులపై భారీ వాహనాల పార్కింగ్ను నియంత్రించాలిఅదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.భారీ వాహనాలను రహదారులపై పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని సూచించారు.రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమావేశంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు,సంబధిత ఏ సి పి లు,ట్రాఫిక్ అధికారులు,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారు, తదితర రోడ్ భద్రత కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉల్లి తిమ్మాయిపల్లి చేగుంట రైతుల ఆవేదన

నక్షా దారి కబ్జాపై ఆర్డీవోకు ఫిర్యాదు



చేగుంట అక్టోబర్ 30 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం ఉల్లి తిమ్మాయిపల్లి నుండి చేగుంట మక్క రాజుపేట రోడ్డుకు వెళ్లే పురాతన నక్షా దారిని జే ఆర్ సిమ్లైస్ ఫ్యాక్టరీ యజమాని అక్రమంగా కబ్జా చేశాడని ఆరోపిస్తూ ఉల్లి తిమ్మాయిపల్లి, చేగుంట గ్రామ రైతులు తూప్రాన్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.తమ వ్యవసాయ పనుల కోసం, పంటలు వేయడానికి, దున్నడానికి, ఎరువులు తీసుకెళ్లడానికి, కోసిన ధాన్యాన్ని ఇంటికి తరలించడానికి ఏళ్ల తరబడి వాడుకుంటున్న దారిని ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రహరీ గోడ నిర్మించి మూసివేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమ పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.

ఫ్యాక్టరీ గేటు నుండి వడ్ల వరికుంట వరకు సుమారు 20 గుంటల మేర దారిని కబ్జా చేశారని పేర్కొన్నారు. గతంలో ప్రతి సోమవారం మెదక్ కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు.ప్రస్తుతం జరుగుతున్న భూభారతి – భూముల రీ సర్వే లోనైనా తమ నక్షా దారిని గుర్తించి, హద్దులు నిర్ణయించి న్యాయం చేయాలని రైతులు కే లింగం, కే యాదయ్య, కే వెంకటేశం, కే రాజు, జి వెంకటి,కె కర్రీలు,తదితరులు ఆర్డీ వోను కోరారు.

నేడు ఇబ్రహీంపూర్ లో

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



చేగుంట అక్టోబర్ 30 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నేడు అనగా తేదీ 31.10.2026 శనివారం ఉదయం 9:30 గంటలకు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు వడ్లు కొనుగోలు చేయనున్నారు. రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ తీసుకువచ్చి వడ్లను విక్ర యించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వడ్లలో తేమ శాతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాలని సూచించారు.ఈ కార్య క్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఐకెపి సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

చైనీస్ ఫుడ్ వండేటప్పుడు పాత్రలపై మంటలు వస్తాయి ఎందుకని



మండుతున్న నూడుల్స్ నుంచి మంటలు చెలరేగుతున్నట్లుగా కనిపించే ఫ్రైడ్ రైస్ వరకు.. చైనీస్ రెస్టారెంట్ల వంటగదుల్లో ఆహారం వండేటప్పుడు ఒక్కసారిగా ఎగిసిపడే మంటలను మీరు గమనించే ఉంటారు. వంట చేసే సమయంలో కనిపించే ఈ మంటల వెనుక అధిక వేడి, నూనె, వంట చేసే విధానం వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. చైనీస్ రెస్టారెంట్లలో వంట చేస్తున్నప్పుడు చెఫ్లు పెద్ద పెనంలో నూడుల్స్, కూరగాయలు లేదా అన్నాన్ని వేగంగా కలుపుతూ కనిపిస్తారు. అలా కలుపుతున్న సమయంలో ఒక్కసారిగా పెనం చుట్టూ మంటలు ఎగిసిపడతాయి. ఇది వంటలో భాగంగా కనిపించినప్పటికీ, కేవలం ప్రదర్శన కోసం చేసే పని కాదు. దీని వెనుక ఆసక్తికరమైన శాస్త్రీయ కారణం ఉంది. అసలు ఇలా మంటలు ఎందుకు వస్తాయో నిపుణులు వివరిస్తున్నారు.


కారణమేమిటి..?

దీనికి ప్రధాన కారణం అధిక ఉష్ణోగ్రత, వేడెక్కిన నూనె, శక్తివంతమైన గ్యాస్ పొయ్యిల కలయిక. అనేక రెస్టారెంట్ల వంటగదుల్లో ఉపయోగించే పెద్ద పెనాలు సాధారణంగా మన ఇళ్లలోని పొయ్యిల కంటే చాలా ఎక్కువ ఉష్ణోగ్రతకు వేడెక్కుతాయి. నూనె బాగా వేడెక్కినప్పుడు అందులో కొంత ఆవిరిగా మారడంతో పాటు చిన్న చిన్న నూనె బిందువులుగా విడిపోతుంది. చెఫ్ ఆహార పదార్థాలను పెనంలో పైకి ఎగరేసి కలిపినప్పుడు ఈ నూనె బిందువులు కూడా పైకి ఎగిసిపడతాయి. అవి పొయ్యి మంటకు తగిలినప్పుడు ఒక్కసారిగా మంటలు చెలరేగుతాయి. అయితే ఈ మంటలు సాధారణంగా ఒకటి లేదా రెండు సెకన్ల పాటు మాత్రమే కనిపించి వెంటనే ఆగిపోతాయి. ఆ తర్వాత వంట యథావిధిగా కొనసాగుతుంది.

మంట వల్ల ప్రత్యేక రుచి వస్తుందా..?

మంటల వల్లే ఆ పొగ వాసన, ప్రత్యేకమైన రుచి వస్తాయా? అంటే.. కొంతవరకు అవుననే సమాధానం చెప్పవచ్చు. చైనీస్ వంటకాల్లో కనిపించే కొద్దిగా కాలినట్లుగా ఉండే ప్రత్యేకమైన పొగ వాసన, రుచిని వోక్ హే అని పిలుస్తారు. ఇది కాంటనీస్ భాషకు చెందిన పదం. దీని అర్థం సుమారుగా పెనం శ్వాస అని చెప్పవచ్చు. మంచి స్టిర్ఫ్రై వంటకాల్లో ఇది ఒక ముఖ్యమైన లక్షణంగా భావిస్తారు. అధిక వేడి మీద ఆహార పదార్థాలను చాలా వేగంగా వండినప్పుడు ఈ ప్రత్యేకమైన రుచి ఏర్పడుతుంది. పదార్థాలు త్వరగా వేగి, వాటిలోని తేమ బయటకు వచ్చి ఆవిరిగా మారకుండా, లోపలే మంచి రంగు, రుచిని సంతరించుకుంటాయి. చిన్న చిన్న నూనె బిందువులు పొయ్యి మంటకు తగిలినప్పుడు వాటి నుంచి వచ్చే సువాసన కూడా ఈ ప్రత్యేకమైన రుచికి కొంత తోడ్పడుతుంది. అలాగే చెఫ్ పెనాన్ని నిరంతరం కదిలిస్తూ ఉండడం కూడా చాలా ముఖ్యం. ఇలా చేయడం వల్ల పదార్థాలన్నీ సమానంగా ఉడుకుతాయి. వివిధ స్థాయిల వేడికి గురవుతూ ప్రత్యేకమైన రంగు, రుచి, ఆకృతిని పొందుతాయి.ఇంట్లోనూ ఇలా చేయవచ్చా..ఇంట్లోనూ ఇలాంటి రుచిని పొందవచ్చా అంటే.. అది కొంతవరకు సాధ్యమే. అయితే ఇది అంత సులభం కాదు. రెస్టారెంట్లలో ఉపయోగించే గ్యాస్ పొయ్యిలు చాలా శక్తి వంతంగా ఉంటాయి. ఇంట్లో ఉండే సాధారణ పొయ్యిలు అంతటి వేడిని అందించలేవు. అందుకే రెస్టారెంట్లలో తయారయ్యే వంట కాలకు, ఇంట్లో చేసుకునే వంటకాలకు రుచిలో కొంత తేడా ఉంటుంది. అయిన ప్పటికీ ఇంట్లోనూ ఇలాంటి రుచిని కొంత వరకు పొందవచ్చు. ఇందుకోసం ముందుగా పెనాన్ని బాగా వేడిచేయాలి. ఆహార పదార్థాలను ఒకేసారి ఎక్కువ మొత్తంలో కాకు ండా కొద్దికొద్దిగా వేసి వండాలి. పెనంలో పదార్థాలు ఎక్కువగా పేరుకుపోకుండా చూసుకోవాలి. ఎందుకంటే ఒకేసారి ఎక్కువ పదార్థాలు వేయడం వల్ల పెనం ఉష్ణోగ్రత తగ్గిపోతుంది. దీంతో ఆహార పదార్థాలు త్వరగా వేగి, మంచి రంగు, రుచిని పొందడం కష్టమవుతుంది.అయితే ఒక విషయం మాత్రం గుర్తుంచుకోవాలి. కావాలనే మంట లు సృష్టించడానికి ప్రయత్నించ కూడదు. నూనెను మంట వైపు విసరడం చాలా ప్రమాదకరం. దీనివల్ల అదుపు చేయలేని విధంగా నూనెకు మంటలు అంటుకుని పెద్ద ప్రమాదం సంభవించే అవకాశాలు ఉంటా యి. కాబట్టి తదుపరిసారి చైనీస్ రెస్టారెంట్లో పెద్ద పెనం నుంచి మంటలు ఎగిసిపడడం చూసినప్పుడు, అది కేవలం వంటగదిలో చేసే ప్రదర్శన మాత్రమే కాదని, దాని వెనుక వేడి, నూనె, వంట చేసే పద్ధతికి సంబంధించిన శాస్త్రీయ కారణాలు ఉన్నాయని గుర్తుంచు కోవడం మంచిది.

డిప్రెషన్‌కు అందరికీ ఒకేలాంటి చికిత్స పనిచేయదు అధ్యయనంలో వెల్లడి..



శరీరంలోని జీవ గడియారానికి సంబంధించిన సమస్యల వల్ల వచ్చే డిప్రెషన్‌ను సర్కేడియన్ డిప్రెషన్ అంటారు. క్రమం లేని నిద్ర విధానాలు, కాలానుగుణంగా మారే లక్షణాలు, నిద్రకు సంబంధించిన సమస్యలు ఈ రకమైన డిప్రెషన్‌తో ముడిపడి ఉంటాయి. తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం ఈ కొత్త రకం డిప్రెషన్‌ను గుర్తించింది. మన శరీరంలో 24 గంటల పాటు పనిచేసే అంతర్గత జీవ గడియారంతో దీనికి సంబంధం ఉంటుంది. ది బ్రిటిష్ జర్నల్ ఆఫ్ సైకియాట్రీలో ప్రచురితమైన ఈ అధ్యయనంలో, తీవ్రమైన డిప్రెషన్‌ను జీవ సంబంధిత, వైద్యపరమైన, జన్యుపరమైన లక్షణాల ఆధారంగా ప్రత్యేకమైన సర్కేడియన్ రకంగా వర్గీకరించవచ్చా అనే అంశాన్ని పరిశోధించారు. ఆస్ట్రేలియన్ జెనెటిక్స్ ఆఫ్ డిప్రెషన్ అధ్యయనానికి చెందిన సమాచారాన్ని ఉపయోగించి, డిప్రెషన్‌తో బాధపడుతున్న 10 వేల మందికి పైగా వ్యక్తులపై వైద్యపరమైన, జన్యుపరమైన విశ్లేషణ నిర్వహించారు.

చాలామందిలో సాధారణ యాంటీడిప్రెసెంట్ మందులు ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. ఎందుకంటే ఈ మందులు అందరిలోనూ డిప్రెషన్ ఒకే విధంగా ఉంటుందనే భావనతో పనిచేస్తాయి. అయితే సర్కేడియన్ రకానికి చెందిన డిప్రెషన్‌లో నిద్ర విధానాలు, శరీర జీవ గడియారంలో మార్పులు, కాలానుగుణ సమస్యలు కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధకులు గుర్తించారు. ఈ రకమైన డిప్రెషన్ లక్షణాలు, జన్యుపరమైన అంశాలు ఇతర రకాలతో ఎలా భిన్నంగా ఉంటాయో తెలుసుకోవడమే అధ్యయనం లక్ష్యం. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారిలో దాదాపు నాలుగో వంతు మందికి సర్కేడియన్ డిప్రెషన్ ఉన్నట్లు గుర్తించామని, వీరిలో తీవ్రమైన, పదేపదే వచ్చే లేదా దీర్ఘకాలిక డిప్రెషన్‌తో బాధపడేవారు కూడా ఉన్నారని పరిశోధకురాలు ఎమిలియానా టోనిని వెల్లడించారు.

సర్కేడియన్ డిప్రెషన్ లక్షణాలు..


ఈ రకమైన డిప్రెషన్ ఉన్నవారిలో నిద్ర, మేల్కొనే సమయాలకు సంబంధించిన కొన్ని ప్రత్యేక లక్షణాలు కనిపిస్తాయి. అవి.. ఉదయం వేళల్లో విపరీతమైన అలసట, డిప్రెషన్ సమయంలో సాధారణం కంటే ఎక్కువసేపు నిద్రపోవడం, రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయే అలవాటు, నిద్రలో మధ్య సమయం ఆలస్యంగా ఉండడం, సామాజిక జీవనశైలికి అనుగుణంగా నిద్ర సమయాలు లేకపోవడం, కాలానుగుణంగా వ్యాధి లక్షణాలు మారుతూ ఉండడం. డిప్రెషన్ అనేది అందరిలోనూ ఒకే విధంగా ఉండే వ్యాధి కాదని, దాని వివిధ రకాల లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా బాధితులకు సరైన చికిత్సను ముందుగానే అందించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. ఇతర రకాల డిప్రెషన్‌తో పోలిస్తే సర్కేడియన్ డిప్రెషన్ ఉన్నవారిలో కొన్ని ప్రత్యేక లక్షణాలు కనిపించాయి. వీరి సగటు వయసు సుమారు 18.7 సంవత్సరాలు ఉండగా, ఇతర రకాల డిప్రెషన్ ఉన్నవారిలో ఇది 23.2 సంవత్సరాలుగా నమోదైంది. ఈ రకమైన డిప్రెషన్ ఎక్కువగా మహిళల్లో కనిపించింది. మొత్తం కేసుల్లో దాదాపు 80 శాతం మంది మహిళలే ఉన్నారు.

అలాగే వీరిలో వ్యాధి చిన్న వయసులోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. వైద్యపరంగా కూడా ఈ రకం డిప్రెషన్ తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది. బైపోలార్ వ్యాధిలో కనిపించే లక్షణాలను పోలిన హైపోమానియా లేదా మానియా లక్షణాలు,

మానసిక భ్రాం తులకు సంబ ంధించిన అనుభవాలు, ఆత్మ హత్య ఆలో చనలు, వాటి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అలసట వంటి శారీరక సమ స్యలతోపాటు మానసిక లక్షణాలు కూడా ఎక్కువగా కనిపిస్తాయి.

ఆస్తమా ఉన్నవారికి ఫ్లూ సమస్య వస్తే అది సాధారణం కాదు

కచ్చితంగా జాగ్రత్త వహించాల్సిందే



ఆస్తమాతో బాధపడేవారికి ఫ్లూ అనేది కేవలం కొన్ని రోజుల పాటు జ్వరం, అలసట సాధారణ అనారోగ్యం మాత్రమే కాదు. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని పెంచడం, నిరంతర దగ్గుకు కారణమవడం, తీవ్రమైన ఆస్తమా దాడులకు దారితీయడం వంటి సమస్యలను కలిగిస్తుంది. కొన్నిసార్లు అత్యవసర వైద్యం లేదా ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి కూడా వస్తుంది. అందువల్ల ఏడాది పొడవునా ఆస్తమాను అదుపులో ఉంచుకోవడానికి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తపడడం చాలా ముఖ్యం. దేశంలో లక్షలాది మంది ఆస్తమాతో బాధపడుతున్నప్పటికీ, ఈ వ్యాధిని ఇప్పటికీ చాలామంది గుర్తించలేకపోతున్నారు. ఇండియన్ గ్లోబల్ ఆస్తమా నెట్‌వర్క్ అధ్యయనం ప్రకారం, ప్రస్తుతం శ్వాస తీసుకునేటప్పుడు పిల్లికూతల వంటి శబ్దం ఎదుర్కొంటున్న వారిలో దాదాపు 82 శాతం మందికి ఆస్తమా ఉన్నట్లు నిర్ధారణ కాలేదు. అలాగే తీవ్రమైన ఆస్తమా లక్షణాలు ఉన్నవారిలో సుమారు 70 శాతం మందికి కూడా ఈ వ్యాధి ఉన్నట్లు తెలియలేదు. అంటే చాలా మంది తమకు ఎదురవుతున్న శ్వాస సంబంధిత సమస్యలకు అసలు కారణం ఏమిటో తెలుసుకోకుండానే ఏళ్ల తరబడి జీవిస్తున్నారు. జలుబు చేసిన ప్రతిసారీ తరచూ పిల్లికూతల వంటి శబ్దంతో శ్వాస తీసుకోవడం, క్రమం తప్పకుండా ఇన్‌హేలర్లు వాడడం, గతంలో ఛాతి ఇన్ఫెక్షన్లు లేదా న్యుమోనియా రావడం, వృద్ధాప్యంలో ఆస్తమాతో బాధపడడం వంటి పరిస్థితులు ఉన్నవారు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

శరీరంలోనూ ప్రభావాలు..

ఆస్తమా ఉన్నవారికి ప్రధానంగా ఎదురయ్యే సమస్య ఇన్ఫెక్షన్ మాత్రమే కాదు, దాని కారణంగా శరీరంలో కలిగే ప్రభావాలు కూడా. ముఖ్యంగా ఇన్‌ఫ్లుయెంజా వైరస్ ఇప్పటికే సున్నితంగా ఉన్న శ్వాసనాళాల్లో వాపును మరింత పెంచుతుంది. దీనివల్ల ఆస్తమా లక్షణాలు తీవ్రమవుతాయి. సాధారణంగా ఆస్తమా అదుపులో ఉన్నవారికి కూడా ఫ్లూ సోకిన తర్వాత అకస్మాత్తుగా శ్వాస సంబంధిత సమస్యలు పెరుగుతాయి. తీవ్రమైన ఆస్తమా దాడులు వస్తే నోటి ద్వారా తీసుకునే స్టెరాయిడ్ మందులు అవసరం అవుతాయి. అనుకోకుండా వైద్యుడిని సంప్రదించాల్సి వస్తుంది. అత్యవసర చికిత్స లేదా ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి కూడా ఏర్పడుతుంది. ఈ సమస్యల నుంచి పూర్తిగా కోలుకోవడానికి కొన్ని వారాలు పడుతుంది. ఇన్ఫెక్షన్ తగ్గిపోయిన తర్వాత కూడా రోజువారీ జీవనంపై ప్రభావం కొనసాగుతుంది. అందుకే ముందస్తు నివారణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆస్తమా చికిత్సలో ఇన్‌హేలర్లు కీలకమైనప్పటికీ, అవి ఇన్‌ఫ్లుయెంజా వైరస్ సోకకుండా నిరోధించలేవు. ఇలాంటి సందర్భాల్లో టీకా అదనపు రక్షణను అందిస్తుంది. ఆస్తమాతో జీవిస్తున్నవారికి ఇన్‌ఫ్లుయెంజా సోకే ప్రమాదాన్ని, దాని వల్ల శ్వాసకోశ ఆరోగ్యంపై కలిగే ప్రభావాన్ని తగ్గించడంలో టీకా ఉపయోగపడుతుందని పరిశోధనలు వెల్లడించాయి.

టీకా తీసుకుంటే మంచిది..

ఇన్‌ఫ్లుయెంజా టీకా తీసుకునే వారి సంఖ్య పెరిగితే, ఫ్లూ కారణంగా వచ్చే ఆస్తమా దాడులను తగ్గించేందుకు సహాయపడు తుంది. ఆస్తమా లక్షణాలు తీవ్రమవడానికి, వ్యాధి అదుపు తప్పడానికి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ముఖ్యమైన కారణాల్లో ఒకటి. ఇన్ఫెక్షన్ వల్ల శ్వాసనాళాల్లో వాపు పెరిగి, ఆస్తమా లక్షణాలను నియంత్రించడం కష్టమవుతుంది. తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. టీకా అన్ని రకాల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను నివారించలేకపోయినా, ఆస్తమా దాడులకు తరచూ కారణమయ్యే ఇన్‌ఫ్లుయెంజా నుంచి రక్షణ కల్పించడంలో సహాయపడుతుంది. ఆస్తమా ఉన్నవారికి రోజువారీ లక్షణాలను నియంత్రించడం ఎంత ముఖ్యమో, వ్యాధి తీవ్రత పెరగకుండా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఫ్లూ కారణంగా వచ్చే ఆస్తమా దాడులు తగ్గితే పిల్లికూతల వంటి శబ్దంతో శ్వాస తీసుకోవడం, ఆయాసం, ఛాతీలో బిగుతుగా అనిపించడం, నిరంతర దగ్గు వంటి సమస్యలు తగ్గుతాయి. అత్యవసరంగా వాడే మందుల అవసరం తగ్గడంతో పాటు, అనుకోకుండా వైద్యులను సంప్రదించాల్సిన సందర్భాలు, ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే ఆస్తమా లక్షణాలు తీవ్రం కావడం వల్ల పని, చదువు, ఇంటి పనులకు కలిగే అంతరాయాన్ని కూడా నివారించవచ్చు.

ముందుగానే జాగ్రత్త వహించాలి..

ఆస్తమా నిర్వహణ అంటే లక్షణాలు కనిపించినప్పుడు మాత్రమే చికిత్స తీసుకోవడం కాదు. తీవ్రమైన సమస్యలకు దారితీసే కారణాలను ముందుగానే నివారించడం కూడా ఇందులో భాగమే. వైద్యులు సూచించిన మందులు వాడడం, ఆస్తమాను ప్రేరేపించే అంశాలకు దూరంగా ఉండడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం వంటి చర్యలతోపాటు ప్రతి సంవత్సరం ఇన్‌ఫ్లుయెంజా టీకా తీసుకోవడాన్ని కూడా నివారణ చర్యల్లో ముఖ్యమైన భాగంగా పరిగణించాలి. ఫ్లూ నుంచి రక్షణ పొందడం ద్వారా ఏడాది పొడవునా ఆస్తమాను స్థిరంగా అదుపులో ఉంచుకునే అవకాశం మెరుగుపడుతుంది.ఆస్తమా ఉన్నవారికి ఇన్‌ఫ్లుయెంజా టీకా వల్ల కలిగే ప్రధాన ప్రయోజనం కేవలం ఫ్లూ రాకుండా చూసుకోవడం మాత్రమే కాదు. ఫ్లూ కారణంగా ఆస్తమా లక్షణాలు తీవ్రం కాకుండా నివారించడం కూడా. ఆస్తమా దాడులకు తరచూ కారణమయ్యే ఇన్ఫెక్షన్ ప్రభావాన్ని తగ్గించడం ద్వారా దీర్ఘకాలంలో లక్షణాలను మెరుగ్గా నియంత్రించుకోవచ్చు. ఆసుపత్రి సందర్శనలు తగ్గడంతోపాటు జీవన నాణ్యత కూడా మెరుగుపడుతుంది. తద్వారా ఆస్తమాతో బాధపడేవారు ఏడాది పొడవునా మరింత ధైర్యంగా, స్థిరమైన ఆరోగ్యంతో తమ రోజువారీ జీవితాన్ని కొనసాగించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

మెదక్ టుడే దిన పత్రిక

శనివారం, అక్టోబర్ 31, 2026

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

కమలాపూర్ ఆరోగ్య కేంద్రాల్లో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆకస్మిక తనిఖీ







కమలాపూర్, అక్టోబర్ 30

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోజువారీ ఓపీ సేవలు, రోగుల వివరాల ఆన్‌లైన్ నమోదుపై కలెక్టర్ ఆరా తీశారు. పురుషులు, మహిళల వార్డులు, టీకాల గది, వైద్య రికార్డుల విభాగం, మందుల నిల్వలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోజువారీ ఓపీ సేవలు, రోగుల వివరాల ఆన్‌లైన్ నమోదుపై కలెక్టర్ ఆరా తీశారు. పురుషులు, మహిళల వార్డులు, టీకాల గది, వైద్య రికార్డుల విభాగం, మందుల నిల్వలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. చికిత్స కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మందుల నిల్వ, నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు

న్యాయవాది ఇంటిపై దాడిని ఖండించిన బార్ అసోసియేషన్

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి



భూపాలపల్లి, : న్యాయవాది పైతర అజయ్ ఇంటిపై జరిగినట్లు పేర్కొన్న దాడిని భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన నేపథ్యంలో అత్యవసర జనరల్ బాడీ సమావేశం నిర్వహించిన న్యాయవాదులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఒక కేసు ఆలస్యం కావడానికి తానే కారణమంటూ కొందరు వ్యక్తులు తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి భౌతిక దాడికి పాల్పడ్డారని అజయ్ ఆరోపించారు. దాడిలో ఒక మున్సిపల్ కౌన్సిలర్ పాల్గొని నాయకత్వం వహించినట్లు బాధితుడు పేర్కొన్నారు.సమావేశం అనంతరం ఘటనను జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లిన న్యాయవాదులు, జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. దాడికి పాల్పడిన వారిపై వర్తించే చట్టాల కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులు, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఘటనపై గణపురం పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే కేసు నమోదైనట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.న్యాయవాదులపై దాడులు వారి వృత్తి స్వేచ్ఛకు ముప్పు కలిగిస్తాయని సమావేశంలో పలువురు పేర్కొన్నారు. నిర్భయంగా వృత్తి బాధ్యతలు నిర్వర్తించే వాతావరణం కల్పించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులపై దాడులు జరిగితే బార్ అసోసియేషన్ తరఫున ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు.

జనగణనతోపాటు బీసీ కులగణన చేపట్టాలి

- **డిక్లరేషన్ల హామీలను అమలు చేయాలని**

రౌండ్‌టేబుల్ సమావేశంలో డిమాండ్



వరంగల్, అక్టోబర్ 30:

కేంద్ర ప్రభుత్వం జనగణనతోపాటు బీసీ కులగణన చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్, వరంగల్ రైతు డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ చేయూత డిక్లరేషన్లలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.వరంగల్‌లోని ఓంకార్ భవన్‌లో బీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వామపక్ష ప్రజాసంఘాలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, బీసీ సంఘాల ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకుడు నర్రా ప్రతాప్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కొంగ వీరుస్వామి హాజరై ప్రసంగించారు. బీసీలకు సామాజిక న్యాయం కల్పించేందుకు కులగణన చేపట్టాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశంలో నాయకులు కోరారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతగింది కుమారస్వామి, పూలే సామా జిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేరళ ప్రసాద్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బనుక సిద్దిరాజు యాదవ్, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖాసిం, తెలంగాణ రైతు సంఘం నాయకులు సోమిరెడ్డి శ్రీనివాస్, ఓదెల రాజన్న, చుక్క మొగిలి పాల్గొన్నారు.అలాగే ఏఐకేఎస్ జిల్లా కన్వీనర్ సుధామల్ల భాస్కర్, బీఎల్ఎఫ్ నాయకులు కుసుంబా బాబురావు, ముక్కెర రామస్వామి, మాలోత్ సాగర్, వంగాల రాగసుధ, ఏఐసీటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సుంచు జగదీశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, మహిళా సంఘం నాయకురాలు సంధ్య తదితరులు పాల్గొని మాట్లాడారు.

సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలి

మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషా శ్రీనివాస్ పిలుపు






వరంగల్, అక్టోబర్ 30:

వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్‌లోని పల్లవి ఆసుపత్రి ఎదుట శుక్రవారం పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు.34వ డివిజన్ అధ్యక్షుడు చిట్టిమల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు, వైద్యులు, ఉపాధ్యాయులు, వివిధ రంగాలకు చెందిన పట్టభద్రులు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.శామంతుల ఉషా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రులు నవంబర్ 6లోపు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని కోరారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల విజయ రామచందర్, పోలేపాక నరేందర్, మారేడుపాక హరికృష్ణ, కే.రాధిక, విజయలక్ష్మి, భిక్షపతి, పట్టురి సుధాకర్, మధు, శ్రీధర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

- **107 మందికి డ్రగ్స్ పరీక్షలు.. 29 మందికి పాజిటివ్**
- **డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: సీపీ ఎన్.శ్వేత**







వరంగల్, అక్టోబర్ 30:

నేరరహిత వరంగల్, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున కమిషనరేట్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.సీపీ ఎన్.శ్వేత, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత ఆధ్వర్యంలో ఆటోనగర్, కరీమాబాద్, కాశిబుగ్గ, శంభునిపేట, శివనగర్, ఎల్‌బీనగర్ ప్రాంతాల్లో పోలీసు బృందాలు సోదాలు చేపట్టాయి. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, డ్రగ్స్ కేసుల్లో ప్రమేయం ఉన్నవారు, అనుమానితులు కలిపి మొత్తం 107 మందిని అదుపులోకి తీసుకుని డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా, 29 మందికి పాజిటివ్ వచ్చినట్లు సీపీ తెలిపారు. వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 17 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లతోపాటు మూడు ఎలక్ట్రిక్ మోటార్ పంపులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో పిటా చట్టం కింద ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తుకు, సమాజ భద్రతకు ముప్పుగా మారుతున్నాయని సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యసనానికి గురైన వారికి చికిత్స, కౌన్సెలింగ్ అందించి సాధారణ జీవనంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా స్థానికులతో మాట్లాడి నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం సేకరించారు. ప్రతి కాలనీలో కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, డ్రగ్స్ లేదా ఇతర నేరాల సమాచారం తెలిస్తే డయల్ 100, 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ ఇన్‌చార్జి ఏసీపీ నరసింహారావు, మట్టేవాడ, ఇంతేజార్‌గంజ్, మిల్స్‌కాలనీ, మడికొండ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

- **మంగపేట సమావేశంలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, బడే నాగజ్యోతి పిలుపు**





మంగపేట, అక్టోబర్ 30:

రానున్న వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు.మంగపేట మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పట్టభద్రుల ఓటరు నమోదు, పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవిందా నాయక్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, కాకులమర్రి ప్రదీప్‌రావు, జగదీష్, కూర్బున్ ఆలీ, చిలకమర్రి రాజేందర్, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు పాల్గొన్నారు.అలాగే మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరేం సంతోష్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ ముకుందం, యువజన విభాగం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశా నాగారమేష్, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, గ్రామ కమిటీల మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య, తుక్కని శ్రీనివాస్, ఉడుగుల శ్రీనివాస యాదవ్, రూప భద్రయ్య, సోయం ఈశ్వర్, సాంబులు, నర్సింహారావు, పొదేం రాంబాబు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

కమలాపూర్‌లో ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

కమలాపూర్, అక్టోబర్ 30: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రతిరోజూ ఓపీ సేవలకు ఎంతమంది వస్తున్నారని, రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అని వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురుషులు, మహిళల వార్డులు, ఓపీ నమోదు వివరాలను పరిశీలించారు. టీకాల గది, వైద్య రికార్డుల విభాగం, మందుల నిల్వ గదిని తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. చికిత్స కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మందుల నిల్వ, నిర్వహణ సక్రమంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..